మాట్లాడుతున్న ఉదయ్‌కిరణ్

ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రాథమికవిద్యకు గొడ్డలిపెట్టు

గద్వాల, జూన్ 1 : ఉపాధ్యాయుల సర్దుబాటుకు సంబంధించి జిల్లా కలెక్టర్లకు అధికారమిస్తూ డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ విడుదల చేసిన ఉత్తర్వులు ప్రాథమిక విద్యకు గొడ్డలిపెట్టు లాంటిదని దీనిని వెంటనే విరమించుకోవాలని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జోగుళాంబ గద్వాల జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ప్రభాకర్ శాస్త్రి, ఉదయ్ కిరణ్‌లు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు ఓ ప్రైవేట్‌హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేస్తామని ఒక వైపు చెబుతూనూ, మరో వైపు పాఠశాలల్లో ఉపాధ్యాయుల సంఖ్య కుదించేలా ఉత్తర్వులు జారీ చేయడం ఏమిటని వారు ప్రశ్నించారు. వేసవికాలం అంతా ఉపాధ్యాయులకు, అధికారులకు శిక్షణ, బడిబాట పేరు మీద కార్యక్రమాలు నిర్వహిస్తూనే మరొకవైపు పిల్లలు తక్కువగా ఉన్నారనే ఉద్దేశంతో టీచర్లను వేరే పాఠశాలలకు సర్దుబాటు చేయడం ద్వారా ముఖ్యంగా ప్రాథమిక పాఠశాలలపై తీవ్రమైనా ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు. ఒకటి నుంచి ఐదు తరగతులకు 18సబ్జెక్టులు, 60 మంది విద్యార్థులు ఉంటే ఇద్దరు ఉపాధ్యాయులు ఏ విధంగా విద్యా బోధన సరైన రీతి లో చేయగలుగుతారని ప్రశ్నించారు. ఇప్పటికైనా విద్యార్థులసంఖ్య ఆధారంగా కాకుండా తరగతికి ఒక ఉపాధ్యాయుడు, ప్రతి తరగతికి ఒక తరగతి గది ఉండేలా చూడాలన్నారు. వీటికి విరుద్ధంగా విడుదల చేసిన ఉత్తర్వులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమ కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. సమావేశంలో నాయకులు హరిబాబు, ప్రవీణ్‌కుమార్, ప్రకాశం పాల్గొన్నారు.

3 నుంచి భూ భారతి సదస్సులు

గట్టు, జూన్ 1 : ఈనెల 3వ తేదీ నుంచి 20వ తేదీ వరకు మండలంలో భూ భారతి రెవెన్యూ సదస్సులను అధికారులు నిర్వహించనున్నారు. 3వ తేదీన మల్లంపల్లి, ఆరగిద్దలలో, 4న పెంచికలపాడు, చమన్ ఖాన్ దొడ్డి, 5న తప్పెట్ల మెట్టు, ముస్లంపల్లి, 6న ఎల్లందొడ్డి, గొర్లఖాన్ దొడ్డి, 9న ఆలూరు, 10న రాయాపురం, 11న తుమ్మల చెర్వు, 12న ఇందువాసి, 13న బోయల గూడెం, 16న చాగదోణ, 17న మిట్ట దొడ్డి, 18న బలిగేర, 19న మాచర్ల, 20వ తేదీన గట్టులో రెవెన్యూ సదస్సులను నిర్వహించనున్నారు. సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని తాసీల్దార్ మదన్ మోహన్‌గౌడ్ కోరారు.

ఏఎస్సైకి ఘనసన్మానం

ఎఎస్సై సైపుద్దీన్ సోఫిని సన్మానిస్తున్న ఎస్సై మురళి, హెచ్‌సీ తిరుపతయ్య

ఎర్రవల్లి చౌరస్తా, జూన్ 1 : ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారుల సేవలు పోలీస్‌శాఖ ఎప్పటికి మరువద్దని, వారి శేషజీవి తాల్ని కుటుంబస భ్యులతో, స్నేహితులతో సంతోషంగా గడపాలని కోదండాపూర్ ఎస్సై మురళి తెలిపారు. గద్వాల జిల్లాలో 37ఏండ్లుగా వివిధ హోదాల్లో పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన కోదండాపూల్ ఏఎస్సై సైపుద్దీన్ సోఫిని ఆదివారం కోదండాపూల్ ఎస్సై మురళి, హెచ్‌సీ తిరుపతయ్య, పీఎస్‌సిబ్బంది కలిసి ఏఎస్సైని ఘనంగా సన్మానించారు. ఆయన చేసిన సేవలను తోటిఉద్యోగులు సిబ్బంది తమ యొక్క జ్ఞాపకాలను పంచుకున్నారు. అనంతరం ఎస్సైని ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు.

ప్రణాళికలు సిద్ధం చేయాలి

మాట్లాడుతున్న శ్రీరాం

పాన్‌గల్, జూన్ 1 : వానకాలం సాగులో రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం వెంటనే ప్రణాళికలు సిద్ధం చేయాలని ఏఐటీయూసీ జిల్లా నాయకుడు శ్రీరాం, కళావతమ్మ డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని కేతేపల్లిలో సీపీఐ కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. ముందుగా వర్షాలు పడడంతో రైతులు ఖరీఫ్ సాగుకు పొలాలను దున్నడం ప్రారంభించలని తెలిపారు. వరి, వేరుశెగ, మొక్కజొన్న, కందితదితర పంటలను సాగు చేస్తారని, నాణ్యమైన విత్తనాలు, ఎరువులు సిద్ధం చేయాలని కోరారు. నకిలీవిత్తనాలు విక్రయదారులపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపాలని డిమాండ్ చేశారు. 45 శాతం మంది రైతులకు రూ.2లక్షలు రుణమాఫీ కాలేదని, 70 శాతం మందికి ఆత్మీయభరోసా అందలేదని వెంటనే వారి ఖాతాల్లోకి జమచేయాలని కోరారు. సమావేశంలో సీపీఐ నాయకులు పాల్గొన్నారు.

వానకాలం పంటలపై అవగాహన సదస్సు

మాట్లాడుతున్న అనిత

మదనాపురం, జూన్ 1 : వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా వర్షాకాలంలో వేసే వానకాలం పంటలపై వైఎఫ్ఏ కృషి విజ్ఞాన్‌కేంద్రం మహబూబ్‌నగర్ వారిచే మదనాపురం మండలంలోని ద్వారకానగర్, నర్సింగాపురం గ్రామాలలో ఆదివారం రైతులకు అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హోమ్‌సైన్స్ అధికారిణి అనిత పాల్గొని రైతులతో మాట్లాడారు. వానకాలం పంటల సన్నద్ధత, అధిక దిగుబడి రకాలు, వ్యవసాయ ఉత్పత్తుల విలువ పెంపు తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించారన్నారు. నేలపరీక్షలు, నేల ఆరోగ్య నిర్వహణ అవసరాన్ని ప్రత్యేకంగా ఆమె వివరించారు. రైతులకు ప్రాకృతిక వ్యవసాయం, జీవ ఎరువులు, కిసాన్ డ్రోన్ల వాడకంపై ప్రాథమిక సమాచారాన్ని ఆమె తెలియజేశారు. అదేవిధంగా మండల వ్యవసాయ అధికారిణి గాయత్రి మాట్లాడుతూ.. రైతులు విని యోగించుకోవలసిన వివిధ ప్రభుత్వ పథకాల గురించి వివరించడం జరిగింది. సాధ్యమైనంత వరకు ప్రభుత్వ మద్దతు సేవలు పొందాలని సూచించారు. అంతేకాకుండా ప్రభుత్వం అందిస్తున్న పథకాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మండల మాజీ రైతు బంధు అధ్యక్షుడు బక్షి హనుమాన్‌రావు, మొయినుద్దీన్, కాశన్న, ఉమ్మల్ల, హనుమాన్, గట్టన్న, కొల్లంపల్లి పాల్గొన్నారు.

WANTED TEACHERS

DATE : 04-06-25 & 05-06-25 (9:00AM TO 4:00PM)
VENUE : Montessori Residential School - Alampur

IIT FOUNDATION TEACHERS		CBSE TEACHERS
CLASS	SUBJECT	SUBJECT
VIII - X	MATH , PHYSICS CHEMISTRY	MATH, PHYSICS, CHEMISTRY, ENGLISH, TELUGU

1. PG or UG with B. Ed can apply.
2. Send Resume + Self-Intro Video (2 min) by WhatsApp. (9441808648)
3. Selected candidates will be called for Test & Demo at MRS @ Alampur.
4. TA WILL BE PAID for attending the interview.
5. For Info Call : 9014880719 - 99662 46435

NOTE: DSC Applicants can attend the Interview & Report after the exam.

MONTESSORI RESIDENTIAL SCHOOLS
ALAMPUR & PANCHALINGALA – CBSE AFFILIATION NO: 3630378

నత్తనడకన అభివృద్ధి పనులు

- అన్ని అసంపూర్తి పనులే...
- పట్టించుకోని అధికారులు

నిలిచిపోయిన సమీకృత మార్కెట్ భవన నిర్మాణం



నత్తనడకలో రోడ్ డివైడర్ పనులు

అలంపూర్, జూన్ 1 : రాష్ట్రంలో ముందు వరుసలో చెప్పుకోదగ్గ పేర్లలో అలంపూర్ క్షేత్రం ఒకటి.. రెండు రాష్ట్రాల సరి హద్దు ప్రాంతంలో ఉన్న కారణంగా అభివృద్ధి ఆమడదూరంలో ఉందని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వాలు ప్రవేశపెడు తున్న ప్రజాసంక్షేమ పథకాలు సరిహద్దు ప్రాంతానికి అందడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. అలంపూరు పేరులోనే పూర్ ఉన్నట్టు అభివృద్ధి విషయంలో నూ పూర్‌అనే చెప్పుకొనే పరిస్థితి నెలకొంది. భారత దేశంలోనే అష్టాదశ శక్తిపీఠాల్లో ఐదో శక్తి పీఠంగా విరాజిల్లు తున్న అలంపూరు క్షేత్రానికి వందల సంవత్సరాల చారిత్రాక వైభవ చరిత్రఉంది. ఇంతటి ఘనకీర్తి గల అలంపూరు ప్రాంతం అభివృద్ధిలో వెనుకబాటుకు గురైంది. నియోజకవర్గంలో అలంపూరు, ఉండవల్లి, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, రాజోలి, అయిజ, మానవపాడు, ఎనిమిది మండలాలు , అయిజ, అలంపూరు, వడ్డేపల్లి మూడు మున్సిపాలిటీలు ఉన్నాయి. గత కేసీఆర్ ప్రభుత్వంలో మున్సిపాలిటీల్లో అశేషంగా అభివృద్ధి పనులు ప్రారంభించినప్పటికి కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోకపోవడంతోఅవి నేటికీ పూర్తికాలేదు. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉంది. గత కేసీఆర్ హయాంలో అయిజ మున్సిపాలిటీలో అభివృద్ధి పనుల కోసం టీయూఎఫ్ఐడీసీ రుణంలో భాగంగా రూ.15 కోట్లు మంజూరు చేసింది. వాటిలో రూ. 6కోట్లతో సెంట్రల్ లైటింగ్ తదితర పనులు పూర్తి చేశారు. మిగిలిన రూ.9కోట్లతో మున్సిపాలిటీల్లో ఆయా వార్డుల్లో అవసరాల ప్రాతిపదికన సీసీరోడ్డు పనులు చేపట్టారు. అలంపూరు మున్సిపాలిటీలో అభివృద్ధి పనుల కోసం రూ.10 కోట్లు మంజూరు కాగా వాటిలో రూ.3.50 కోట్లతో సెంట్రల్ లైటింగ్ కండివైడర్ పనులు ప్రారంభించగా నేటికీ పనులు పూర్తికాలేదు. రూ.1.40 కోట్ల నిధులతో నూతన మున్సిపల్ కార్యాలయ భవన నిర్మాణ పనులు కేటాయించారు. రూ.5 కోట్ల నిధులతో ఆయా వార్డులో సీసీరోడ్డు పనులు చేపట్టారు. వడ్డేపల్లి మున్సిపాలిటీకి రూ.10 కోట్లు నిధులు కేటాయించగా వాటిలో రూ.3.60 కోట్ల నిధులు సెంట్రల్ కండివైడర్ పనులకోసం, రూ.5 కోట్ల నిధులు సీసీ రోడ్లు కోసం కేటాయించిన అవి నేటికీ అసంపూర్తిగానే ఉన్నాయి. అయిజ, అలంపూరు మున్సిపాలిటీల్లో చేపట్టిన సమీకృత మార్కెట్ నిర్మాణ పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉన్నాయి.

పనులు పూర్తిచేసే ప్రయత్నంలో ఉన్నాం

మున్సిపాలిటీలో అసంపూర్తిగా ఉన్న పనులను త్వరలో పూర్తి చేసే ప్రయత్నం చేస్తాం. సమీకృత మార్కెట్ పనులు,మున్సిపల్ భవన కార్యాలయం పనులు ఆగిపోయాయి ఇటీవల కాలంలో కలెక్టర్ సంతోష్ పర్యటించినప్పుడు వారి దృష్టికి తీసుకెళ్లాం.

- కమిషనర్, అలంపూరు, చంద్రశేఖర్‌రావు

భూ భారతి సదస్సును హాజరు కావాలి

కొత్తకోట, జూన్ 1 : మండలంలోని అన్ని రెవెన్యూ గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు జూన్ 3 నుంచి 19వ తేదీ వరకు నిర్వహిస్తారని తాసీల్దార్ వెంకటేశ్వర్లు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలోని అన్ని రెవెన్యూ గ్రామాలకు సంబంధించి రెండు టీమ్‌లను ఏర్పాటు చేశామని అందులో మొదటిటీమ్‌ను తాసీల్దార్ వెంకటేశ్వర్లు, రెండోటీమ్ లీడర్‌గా డిప్యూటీ తాసీల్దార్ శివకుమార్ బాధ్యత వహిస్తారని తెలిపారు. రైతుల రెవెన్యూ సమస్యల్లో భాగంగా కొత్త పాస్ పుస్తకాలు రానివారు, కొత్తపాస్ పుస్తకాల్లో వివరాలు తప్పుగా నమోదు అయినవారు సర్వే నెంబర్లు, విస్తీర్ణం, భూమి వివరణ సంక్రమించిన విధానం, పట్టా దారు పేర్లు తదితర వాటిని సరిచేసుకునేందుకు మంచి అవకాశం అని తాసీల్దార్ అన్నారు.

సీఎంఆర్ఎఫ్ సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి

గట్టు, జూన్ 1 : సీఎంఆర్ఎఫ్ ఆర్థికసాయాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఎంపీపీ విజయ్‌కుమార్ కోరారు. మండలంలోని చాగదోణలో తన స్వగృహం ఆవరణలో ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లబ్ధిదారు శంకరమ్మకు రూ.18,500 విలువ చేసే చెక్కును ఆయన అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ మాట్లాడుతూ.. ప్రభుత్వం పేదల వైద్యఖర్చుల నిమిత్తం సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సాయాన్ని అందజేస్తోందన్నారు. లబ్ధిదారులు నగదును మంచి అవసరాలకు వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో స్థానికులు తిమ్మారెడ్డి, హనుమంతురెడ్డి, గూరన్న, ఈరన్న, తిమ్మప్ప, బోయ నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

మరుగుదొడ్లు లేక ప్రయాణికుల అవస్థ

అలంపూర్, జూన్ 1 : ప్రధాన కూడళ్లలో ప్రయాణికుల, రైల్వేస్టేషన్, బస్‌స్టేషన్‌లలో కనీస సౌకర్యాలలో ఒకటైన మూత్రశాలలు, మరుగుదొడ్లు లేక ఇబ్బందులు తొక్కొంటున్నారు. అలంపూర్ ఆధ్యాత్మిక క్షేత్రానికి హైదరాబాద్, రాయచూర్, ఉత్తర తెలంగాణ పట్టణాల వంటి వివిధ ప్రాంతాల నుంచి యాత్రికులు సుమారుగా నాలుగైదు గంటలు సమయం ప్రయాణం చేసి 44వ జాతీయ రహదారి అలంపూరు వైపు వెళ్లే కూడలిలో దిగుతారు. అక్కడ కనీసం పబ్లిక్ కులాయిగాని, మూత్ర శాలలు గాని లేవు, కనీసం పే అండ్ యూజ్ టాయిలెట్స్ ఉన్నా గాని ఉపయోగించు కుందామనుకుంటే అవి కూడా లేవని యాత్రికులు, పరిసరాల గ్రామాల ప్రయాణికులు వాపోతున్నారు.

గతంలో కలెక్టర్ చొరవ చూపడంతో సులభ్ కాంప్లెక్స్‌నిర్మాణం కోసం స్థలపరిశీలన చేసి ఏమైందో ఏమోగాని వదిలేశారు.

ఇంతవరకు మూత్రశాలల నిర్మాణ ఆలోచన చేయడంలేదు. విధిలేని పరిస్థితుల్లో ప్రయాణికులు ఏ గోడ చాటో చూసుకునే పరిస్థితి ఉంది. ఇక మహిళల అవస్థలు చెప్పనక్కర్లేదు.

వైద్యవిద్యార్థికి ఆర్థికసహాయం అందజేత



రంజిత్‌కుమార్‌కు నగదు ఆర్థికసాయం చెక్కు అందజేస్తున్న సురభి శ్రీనివాసులు

పాన్‌గల్, జూన్ 1 : మండలంలోని గోప్లాపూల్ గ్రామానికి చెందిన వైద్యవిద్యార్థి రంజిత్‌కుమార్‌కు ఆదివారం కేఎంఆర్ మెమోరియల్ ట్రస్టు చైర్మన్ కొత్త కల్యాణ్‌రావు తరపున తెలంగాణ రాష్ట్రోపాధ్యాయ సంఘం జిల్లాఅధ్యక్షుడు సురభి శ్రీనివాస్‌రావు రూ.25వేలు ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కుటుంబ ఆర్థికపరిస్థితి బాగా లేకున్నా రంజిత్‌కుమార్ కష్టపడి చదువుకొని మెడిసిన్ సీటు సాధించడం అభినందనీయమని తెలిపారు. బాగా చదువుకొని డాక్టర్‌గా పేదప్రజలకు సేవ చేయాలని కోరారు. ప్రస్తుతం రంజిత్ కుమార్ మంచిర్యాల మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ మొదటి సంవత్సరం చదువుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో డీసీఈబీ జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్, సాహితీ కళావేదిక జిల్లా అధ్యక్షుడు శంకర్ గౌడ్ గ్రామస్తులు పుల్లారావు, దశరథం, రాజగౌడ్, మిద్దె కృష్ణయ్య, లక్ష్మీనారాయణ, బైరోజు చంద్రశేఖర్ ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

2004 –05 పదోతరగతి పూర్వవిద్యార్థులు

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

అయిజ, జూన్ 1 : 2004 – 05 పదో తరగతి పూర్వవిద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. అయిజ పట్టణంలోని జెడ్పీహెచ్‌ఎస్ (బాలుర)కు చెందిన పూర్వవిద్యార్థులు ఆదివారం పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో పూర్వ ఉపాధ్యాయులను సన్మానించారు.

ఏదోల మండలంలో..

గోపాల్‌పేట, జూన్ 1 : ఏదుల మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో 2004–05 విద్యాసంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం అపూర్వ సమ్మేళనం నిర్వహించారు. 20ఏండ్ల తరువాత కలుసుకొని తీపి గుర్తులను నెమరు వేసుకున్నారు. కార్యక్రమంలో రిటైర్డ్ హెచ్ఎం ప్రభాకర్, జీహెచ్ఎం శ్రీనివాస్‌రెడ్డి, రిటైర్డ్ ఉపాధ్యాయులు వనజ, వేణుగోపాల్, ఉపాధ్యాయులు సుజీవన్‌రెడ్డి, రాజ్యలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ ఇద్దరు మృతి

ఎర్రవల్లి చౌరస్తా, జూన్ 1 : వేర్వేరు ఘటనల్లో పురుగుల మందు తాగి ఇద్దరు మృతి చెందిన ఘటన ఇటిక్యాల పీఎస్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్సై వెంకటేశ్ కథనం మేరకు.. పెద్దదిన్నెకి చెందిన గొల్లనారాయణ(71), భార్య కొన్ని సంవత్సరాల కిందట మృతిచెందడం జరిగింది. కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈ క్రమంలో తీవ్రమనస్తాపం చెందిన గొల్లనారాయణ గత మంగళవారం పురుగుల మందుతాగడంతో చికిత్సకోసం కర్నూల్ దవాఖానకు తరలించడం జరిగింది. చికిత్సపొందుతూ నారాయణ (31) రాత్రి మృతి చెందాడు. కొడుకు బాలకృష్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని తెలిపారు. అదేవిధంగా ఎర్రవల్లికి చెందిన అశ్వశంకరమ్మ (45) గృహిణి కొన్ని రోజులుగా ఇంట్లో చిన్న చిన్న కుటుంబ తగాదాలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో శనివారం భర్త మందలించడంతో మనస్తాపం చెందిన అశ్వశంకరమ్మ పురుగులమందు తాగాడు. వెంటనే చికిత్స కోసం గద్వాల దవాఖానకు తరలించారు. అనంతరం డాక్టర్ల సలహా మేరకు మెరుగైన చికిత్సకోసం కర్నూల్ దవాఖానకు తరలించారు. అశ్వశంకరమ్మ అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. కొడుకు అశ్వశంకరయ్య ఫిర్యాదు మేరకు కేసునమోదు చేశామని పోలీసులు తెలిపారు.

రేపటి నుంచి భూభారతి సదస్సులు

పాన్‌గల్, జూన్1 : మండలంలోని వివిధ గ్రామాల్లో మంగళవారం నుంచి ఈనెల 18, 19తేదీ వరకు భూభారతి చట్టంపై రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు మండల తాసిల్దార్ సత్యనారాయణరెడ్డి తెలిపారు. ఈనెల 3తేదీన బండపల్లి, దొండాయిపల్లి, 4న వెంగళాయిపల్లి, దవాజీపల్లి, 5న జమ్మాపూర్, మాందాపూల్, 6న రాయనిపల్లి, అన్నారం, 6న బుసిరెడ్డిపల్లి, 9న బుసిరెడ్డిపల్లి, గోప్లాపూర్, 10న చింతకుంట, నిజామాబాద్, 11న మల్లాయిపల్లి, మాధవరాపూల్లి, 12న కిష్టాపూల్, తెల్లర్లాపల్లి, 13న శాగాపూర్, చిక్కేపల్లి, 16న రేమద్దుల, కదిరేపాడు 17,18 తేదీల్లో కేతేపల్లి, రేమద్దుల గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు ఉంటాయని ఆయన తెలిపారు. రైతు తమ తమ భూసమస్యలను అధికారులతో విన్నవించుకోవడం, దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

అమ్మవారికి వెండి కిరీటం వితరణ

అలంపూర్, జూన్ 1 : పట్టణంలోని జోగుళాంబ బాలబ్రహ్మేశ్వర స్వామి ఆలయంలోని హైదరాబాద్ వాస్తవ్యులు తామరాడ ప్రసాద్. వసంతరావు జోగుళాంబ అమ్మవారికి 249 గ్రాములు బరువు వెండిలోహపు కిరీటం వితరణ చేశారు. కిరీటపు విలువ సుమారుగా రూ.25,000 ఉంటుందని ఆలయ సీనియర్ అసిస్టెంట్ చంద్రయ్యచారి పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, ప్రధానపూజాలు తదితరులు పాల్గొన్నారు.

వెండి కిరీటం వితరణ చేస్తున్న దాతలు

మల్దకల్‌లో ట్రాక్టర్‌తో దుక్కి దున్నుతున్న రైతు.

సేంద్రియ ఎరువులు వాడాలి..

మల్దకల్, జూన్ 1 : రైతులు తమ వ్యవసాయ భూములను ఎండకాలంలో కురిసే తొలివర్షాలకు వేసవి దుక్కులు దున్నుకోవడం వల్ల రైతులకు ఎన్నో లాభాలు ఉంటాయని మండల వ్యవసాయాధికారి రాజశేఖర్ అన్నారు. వేసవి దుక్కులు దున్నడంవల్ల భూమిలో ఉండే విష వాయువులు మొత్తం నాశనం అవుతాయన్నారు. పంటలు సాగు చేయడంతో వీటి బాధలు తగ్గి క్రిమి సంహారక మందులు, రసాయనిక ఎరువులు వాడడం కూడా చాలా వరకు తగ్గుతాయన్నారు. ముఖ్యంగా ఈ దుక్కిలో సేంద్రియ ఎరువులవాడితే దీంతో భూసారం శక్తివంతంగా ఉంటుందన్నారు. తమభూముల మట్టిని కూడా పరీక్షించి వ్యవసాయధికారులు సూచలను ప్రకారం పంటలు సాగువేస్తే అధిక దిగుబడులు సాధించవచ్చాన్నారు.

నేడు మిషన్‌భగీరథ వాటర్ ప్లాంట్‌శుద్ధి

ధరూరు, జూన్ 1 : మండలంలోని రేవులపల్లి గ్రామంలో, ప్రియదర్శిని జూరాల ప్రాజెక్ట్ దగ్గర భగీరథ వాటర్‌ప్లాంట్ యంత్రాలను నేడు శుద్ధి చేయనున్నట్లు డీఈ రవిచంద్రకుమార్ తెలిపారు. వాటర్ ప్లాంట్‌లో యంత్రాలను శుద్ధి చేస్తున్నందున నీటిసరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. కావున జిల్లా ప్రజలు ముందుగానే అవసరాలకు నీటిని నిల్వ వుంచుకోవాలని తెలిపారు.

విద్యార్థుల ప్రతిభ

కరాటేలో ప్రతిభ చాటిన విద్యార్థులు

కొత్తకోట, జూన్ 1 : పట్టణంలోని విశ్వేశ్వర్ మైదానంలో ఆదివారం నిర్వహించిన గాడ్స్ ఆన్‌వారియర్స్ షాటోఖాన్ కరాటే అకాడమి ఆధ్వర్యంలో విద్యార్థులకు బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ నిర్వహించారు. బెల్టుగ్రేడింగ్ టెస్ట్‌లో వివిధ గ్రామాల నుండి మొత్తం 10మంది విద్యార్థులు పాల్గొని వివిధ విభాగాల్లో చక్కటి ప్రతిభ కనబర్చారని కరాటేమాస్టర్ అబ్దుల్ నబీ తెలిపారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు సర్టిఫికెట్లతో పాటు బెల్టులను ప్రదానం చేసినట్లు జరిగిందని మాస్టర్ తెలిపారు.

తెలంగాణ ఆవిర్భావ వేడుకలకు సర్వం సిద్ధం

అయిజ, జూన్ 1 : అయిజ మున్సిపాలిటీతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు సర్వం సిద్ధం చేశారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని ఆదివారం అధికారులు కార్యాలయాలను మామిడి తోరణాలు, కొబ్బరి ఆకులు, విద్యుద్దీపాలతో ముస్తాబు చేశారు. ఆయా కార్యాలయాల్లో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు.

తిరుమలలో భజనమండలి ప్రతిభ

భక్తికీర్తనలు ఆలపిస్తున్న విజయరాయ భజనమండలి సభ్యులు

అయిజ రూరల్, జూన్ 1 : హిందూ ధర్మ ప్రచార పరిషత్ తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో ఆదివారం తిరుమలలో నిర్వహించిన అఖండ హరినామ సంకీర్తనలో సంకాపురం గ్రామానికి చెందిన విజయరాయ భజన మండలి సభ్యుడు ప్రతిభను చాటారు. ఇందులో భాగంగా తిరుమల తిరుపతి దేవస్థానం నిబంధనల మేరకు హరినామ సంకీర్తనలో భక్తి కీర్తనలు ఆలపించారు. దీంతో నిర్వాహకుడు వారి ప్రతిభకు మెచ్చి శాలువాతో సన్మానించి స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు. సంకీర్తనలు ఆలపించిన వారిలో తిమ్మప్ప, ఉరుకుందు, నర్సింహులు, నర్సింహాచారి, బజారి, రాముడు, నర్సింహారెడ్డి, సత్యనారాయణ, గోపాల్ పాల్గొన్నారు.

ఆశల పోరాటం వృథా కాలేదు

కొత్తకోట, జూన్ 1 : సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ సమస్యలపై పోరాటం చేయడంతో ఉద్యోగులకు ఉద్యోగ విరమణ సదుపాయాలు పెంచుతూ జీవో విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు నిక్సన్ కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం అంగన్‌వాడీ టీచర్లకు ఉద్యోగ విరమణ సదుపాయాలను రూ.లక్ష నుంచి రూ.2లక్షలకు పెంచారని, హెల్పర్లకు రూ.50 వేల నుంచి రూ.లక్షకు పెంచారని ఆయన హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా 60ఏండ్లు దాటిన ఆశలకు స్వచ్ఛంద ఉద్యోగ విరమణను నిర్ణయం చేసి మే 31న జీవో నెంబర్ 8 రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. రాష్ట్రంలో సీఐటీయూ యూనియన్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ సుదీర్ఘకాలం నిర్వహించిన పోరాటాల ఫలితమేనని ఆయన అన్నారు.

అక్రమంగా రవాణా చేస్తున్న ఎద్దుల పట్టివేత

పట్టుబడిన ఎద్దులను తరలిస్తున్న కంటైనర్

అలంపూల్ చౌరస్తా , జూన్ 1 : జాతీయ రహదారి పుల్లూరు టోల్ ప్లాజా సమీపంలో రాష్ట్ర సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు వద్ద తనిఖీల్లో పోలీసులు, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో బెంగుళూరు నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న కంటైనర్‌లో 15ఎద్దులను గుర్తించారు. ఈ మేరకు నిబంధనల మేరకు వాహనాన్ని, డ్రైవర్ ఇజాజ్‌పాషాను అదుపులోకి, ఎద్దులను ఖరీదు చేసి ఇతర ప్రాంతాలకు తరలిస్తున్న ఖలీల్ అనే వ్యక్తి పై కేసు నమోదు చేసినట్టు ఎస్సై మహేశ్ తెలిపారు.15 ఎద్దుల విలువ కనీసం రూ.4,50,000 ఉంటుందన్నారు.

జిల్లాలో పోలీస్ యాక్ట్ అమలు

వనపర్తి టౌన్, జూన్ 1 : జూన్ 1 నుంచి 30వ తేదీ వరకు పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని ఎస్పీ రావులగిరిధర్ అన్నారు. అనుమతులు లేకుండా ఎలాంటి సమావేశాలు, ర్యాలీలు, ఊరేగింపులు, ధర్నాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమికూడి ఉండే కార్యక్రమాలు నిర్వహించరాదని చెప్పారు. అనుమతులు లేకుండా కార్యక్రమాలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. జన సమూహం చే